


2లో

## తహసిల్దారు గా విధుల్లో చేరిన జయవర్ధన్

- మర్యాద పూర్వకంగా ఎమ్మెల్యేతో కలయిక

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844

ఆగష్టు : 04 ఆదివారం సంపుటి : 28 సంచిక : 186

# కుర్చీ కోసం కుమ్ములాట





- దిగేది లేదంటున్న చిర్లంచర్ల

- నాయకుడు అంటే మాట మీద ఉండాలన్న డాక్టర్ కనకదుర్గ

(అగ్ని ప్రతినిధి, మార్కాపురం)

మార్కాపురం పురపాలక సంఘంలో కుర్చీ కోసం కుమ్ములాటలు ప్రారంభమయ్యాయి. మున్సిపల్ చైర్మన్గా తానే కొనసాగాలనే ధోరణితో ప్రస్తుత చైర్మన్ చిర్లంచర్ల కృష్ణ వ్యవహరిస్తుండగా,అనుకున్న మాట ప్రకారం తనకు పదవిని అప్పగించాలంటూ డాక్టర్ కనకదుర్గ డిమాండ్ చేస్తున్నారు. ఇందుకు నిదర్శనంగా జులై 31వతేదీ జరిగిన సర్వసభ్య సమావేశానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు గైర్హాజరు కావడమే. దీని వెనుక ఓ నేత హస్తము ఉందని ప్రస్తుత చైర్మన్‌ను దించే ప్రయత్నం ప్రారంభమైందని గుసగుసలు వినిపించాయి. అంతటితో ఆగక డాక్టర్ కనకదుర్గను కూడా కాదని తనకు అత్యంత విశ్వసనీయ వ్యక్తికి ఆ కుర్చీని కట్టబెట్టాలని సదరు నేత ప్రయత్నిస్తున్నాడనే టాక్ వినిపిస్తోంది. అయితే ఈ గుసగుసలు, చర్చల పైన శనివారం మున్సిపల్ చైర్మన్ స్పందించారు. కావాలనే కొందరు తనపై బురద జల్లుతున్నారని, పార్టీ నుంచి రోడ్డుకిడుస్తున్నారని సోషల్ మీడియా వేదికగా ఆరోపించారు. అప్పటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తనకు బీఫామ్ ఇచ్చారని దాని ప్రకారం ఐదేళ్లు కొనసాగుతానని స్పష్టం చేశారు.ఇందుకు ప్రతిగా డాక్టర్ కనకదుర్గకు డబ్బులు ఇవ్వాలని, ఉన్నప్పుడు ఇస్తా అంటూ ముక్తాయించారు.ఈ కథనం సోషల్ మీడియాలో వచ్చిన కొద్ది నిమిషాల్లోనే డాక్టర్ కనకదుర్గ అంతే వేగంగా స్పందించారు. బీఫామ్ ఎందుకు ఉంటుంది అంటూ గట్టిగానే అడ్డం తిరిగారు.పార్టీకి ద్రోహం ఎవరు చేశారో అందరికీ తెలుసంటూ నర్మగర్భంగా షాక్ ఇచ్చారు. మాటమీద నిలబడే వాడే నాయకుడు అవుతాడని, నీవు కూడా మాట మీద నిలబడమంటూ నేరుగానే సవాల్ విసిరారు. మిగిలిన రెండేళ్లు తాను చైర్మన్గా ఉండాలని ఇందుకు పార్టీ అధినాయకత్వం కూడా సహకరించాలని డాక్టర్ కనకదుర్గ తన మనసులోని మాటను బహిరంగంగానే వినిపించారు. దీంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో కుమ్ములాటలు బయటపడ్డట్లయింది. నిజానికి మార్కాపురం మండల పరిషత్తు, పురపాలక సంఘంలో కుర్చీ మార్పిడి వ్యవహారం ఎన్నికల ముందు కాస్త ఇబ్బందికరంగానే ఉంది. అన్నా రాంబాబు ఇన్చార్జిగా రాగానే ఎంపీపీ కుర్చీ మార్పిడిని సున్నితంగా డీల్ చేశారు. మున్సిపల్ కుర్చీ వ్యవహారం వచ్చేసరికి జిల్లా అధిష్టానం ఇప్పుడు కాదు ఎన్నికల తర్వాత అంటూ వాయిదా వేయడంతో ఆయన సైలెంట్ అయిపోయారు. ఇక ఇప్పుడు రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారం కోల్పోవడంతో

2లో

## ఉద్యాన పంటలతో పాటు ఆర్గానిక్ పంటలను కూడా ప్రోత్సహించాలి

- కలెక్టర్ తమీమ్ అన్సారియా



అగ్ని న్యూస్, నాగులుప్పలపాడు: మండలంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా విస్తృతంగా పర్యటించారు. తొలుత నాగులుప్పలపాడు మండలం మద్దిరాలపాడు గ్రామాన్ని సందర్శించి జామ, సీతాఫలం పంటను సాగుచేస్తున్న కాటా శేషయ్య, భైరపు రమాదేవిలకు సంబంధించిన పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడడం జరిగింది. ఈ ఉద్యాన పంట సాగుకు సంబందించి

2లో

## తన కూతురిని వేదించొద్దన్న తండ్రి పై యువకుల పాశవిక దాడి

- పెట్రేగుతున్న కుర్ర రౌడీలు

- చోద్యం చూస్తున్న పోలీసులు

అగ్ని న్యూస్,మార్కాపురం: మార్కాపురం పట్టణంలో ఘోరం చోటుచేసుకుంది. సభ్య సమాజం తలదించుకునేలా ఓ యువతి తండ్రి పై నలుగురు యువకులు పాశవికంగా దాడి చేసి గాయపరిచారు. తండ్రి చేసిన పాపం ఏంటంటే తన కూతురు వెంటపడి




3లో

RK అగ్ని న్యూస్ The Power Of Truth



# తహసిల్దారు గా విధుల్లో చేరిన జయవర్ధన్

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్, తర్లుపాడు: సాధారణ బదిలీలలో భాగంగా బి. జయవర్ధన్ కనిగిరి లో డిఏఓగా ( డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా ) పనిచేస్తూ తర్లుపాడు మండల తహసిల్దార్ గా శనివారం విధుల్లో చేరారు. అనంతరం ఆయన మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఇక్కడ తహసిల్దార్ గా పనిచేస్తున్న అబ్దుల్ హమీద్ నెల్లూరు జిల్లాకు బదిలీ కావడం జరిగింది. ఈ సందర్భంగా నూతన తహసిల్దార్ గాబి జయవర్ధన్ బాధ్యతలు చేపట్టగా ఈయనకు కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికారు. అనంతరం బదిలీపై వెళ్తున్న తహసిల్దార్ అబ్దుల్ హమీద్ కు కార్యాలయ సిబ్బంది పూలమాలవేసి శాలువతో సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో డి టి ఎస్ కే ఖలీల్, సీనియర్ తర్లుపాడు మండల వి ఆర్ ఓ లు, వి ఆర్ ఏ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# కుర్చీ కోసం కుమ్ములాట

మొదటి పేజి తరువాయి

ఆ వ్యవహారం కాస్త సైలెంట్ గా మారిపోయింది. తాజాగా చైర్మన్ సీటు మార్పిడి వ్యవహారం మరోసారి తెరపైకి ఎక్కింది. ఈ మార్పిడి వ్యవహారం మున్సిపల్ కౌన్సిలర్ల గైర్హాజరు వ్యవహారంలో నియోజకవర్గ ఇన్చార్జి అన్నా రాంబాబుకు ఏ ప్రమేయం లేదంటూ, గత ఎమ్మెల్యే మనుషులే ఈ తతంగం నడిపిస్తున్నారంటూ పట్టణంలో పుకార్లు షికారులు చేస్తున్నాయి. ఏదేమైనప్పటికీ మునిసిపల్ చైర్మన్ సీట్ కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో వర్గ పోరు ఒక్కసారిగా బయట పడ్డట్లయింది. మరి తాజా ఇన్చార్జి లేదా మాజీ మార్కాపురం ఎమ్మెల్యే ఎవరు ఈ తతంగాన్ని తీరుస్తారు. ఎవరు ఈ పంచాయతీని కొలిక్కి తెస్తారు అనేది వేచి చూడాలి.

## ఉద్యాన పంటలతో పాటు ఆర్గానిక్ పంటలను కూడా ప్రోత్సహించాలి

మొదటి పేజి తరువాయి

2018-19 సంవత్సరంలో డ్రిప్ ఇరిగేషన్ స్కీమ్ కింద యూనిట్ ఖరీదు 61 వేల 711 రూపాయలు ప్రభుత్వం మంజూరు చేయగా, అందులో సబ్సిడీ కింద 46 వేల 108 రూపాయలు పోను రైతు వాటాగా 15 వేల 603 రూపాయలుచెల్లించడం జరిగిందని ఎపిఎంఐపి ప్రాజెక్ట్ డైరెక్టర్ రమణ ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు వివరించారు. డ్రిప్ ఇరిగేషన్ విధానం ద్వారా చేపడుతున్న జామ సాగు వివరాలను ఎపిఎంఐపి ప్రాజెక్ట్ డైరెక్టర్ వివరించారు. ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించడంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ఆర్థిక సహాయాన్ని జిల్లా ఉద్యాన శాఖ అధికారి గోపీచంద్, జిల్లా కలెక్టర్ కు వివరించారు. జిల్లాలో ఉద్యాన పంటలను మరింతగా ప్రోత్సహించడంతో పాటుఆర్గానిక్ పంటను కూడా ప్రోత్సహించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఉద్యాన శాఖ, ఎపిఎంఐపి అధికారులను ఆదేశించారు అనంతరం జిల్లా కలెక్టర్ చదలవాడ లోని పశు ఉత్పత్తి క్షేత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పశు ఉత్పత్తి క్షేత్రంలో ఒంగోలు జాతి ఆవుల ఉత్పత్తికి తీసుకుంటున్న చర్యలు, వాటి సంరక్షణకు తీసుకుంటున్న చర్యల గురించి ఉప సంచాలకులు రవి కుమార్ జిల్లా కలెక్టర్ కు వివరించారు. పశుక్షేత్రంలో విభాగాల వారిగా పశు సంరక్షణకు చేపడుతున్న పనులను, పశుగ్రాసాభివృద్ధి సాగును జిల్లా కలెక్టర్ పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పశు ఉత్పత్తి క్షేత్రంలో పశు ఉత్పత్తికి తీసుకుంటున్న చర్యలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ కు వివరించారు. కలెక్టర్ వెంటపశు సంవర్ధక శాఖ జేడి బేబి రాణి, పశు క్షేత్ర వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# కూల్ డ్రింక్ షాపులో దొంగతనం





అగ్ని న్యూస్,మార్కాపురం:మండలంలోని దరిమడుగు గ్రామంలో కూల్ డ్రింక్ షాప్ లో చోరీ కి పాల్పడ్డారు. దొంగలు షాప్ షటర్ పగల కొట్టి వాటర్ బాటిల్, సిగరెట్లు, కూల్ డ్రింక్స్ మరికొన్ని వస్తువులను దొంగలు తీసుకెళ్ళారు. షాప్ లో ఉన్న 15 వేల రూపాయలు విలువచేసే జిరాక్స్ మిషన్ లో దొంగలు కూల్ డ్రింక్స్ వాటర్ పోసి వెళ్ళారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి దొంగతనాలని అరికట్టాలని గ్రామ ప్రజలు వాపోయారు.

# గొర్రెలు మేకలు పెంపకం దారుల సమస్యలపై వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ మంత్రికి వినతి



అగ్ని న్యూస్,అమరావతి: గొర్రెలు మేకలు పెంపకం దారుల సమస్యలపై వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చంనాయుడును ఆంధ్ర ప్రదేశ్ గొర్రెలు మేకలు పెంపకం దారులు సంఘం అద్యక్షులు గంటా శ్రీరామ్, రాష్ట్ర కార్యదర్శి కిలారి పెద్దబ్బాయి శనివారం అయిన స్వగృహంలో రాష్ట్రంలో ఉన్న గొర్రెలు మేకలు పెంపకం దారులు సమస్యలు పరిష్కారం చెయ్యాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వర్షాకాలం సీజన్ మొదలవడంతో రాష్ట్ర వ్యాప్తంగా అంటువ్యాధులు ప్రబలి గొర్రెలు మేకలు మృత్యువాత పడుతున్నాయని దీనివలన పెంపకదారులకు తీవ్ర నష్టం వాటిల్లు తొందన్నారు. వీటి నివారణ కొరకు వెంటనే గొర్రెలు, మేకల సంఖ్యకు అనుగుణంగా అవసరమైన అన్ని రకాల నాణ్యమైన టీకాలు, డీ వార్మింగ్ మందులు ఉచితంగా ఇవ్వాలని కోరారు. సంవత్సరం ప్రణాళిక సిద్ధం చేసి సంవత్సరానికి 4 సార్లు నట్టల నివారణ మందులు, కనీసం రెండు సార్లు సాధారణ వాక్సినేషన్ తో పాటు అవసరమగు ఇతర వ్యాక్సినేషన్ ఉచితంగా చేయాలని కోరారు. ఆర్బీకేలకు నెలకు 10 వేల రూపాయల విలువైన పశు వైద్య మందులు ఇచ్చి, మందుల్లో కల్తీలను నివారించాలని, కల్తీలకు పాల్పడుతున్న కంపెనీలను రేటు కాంటాక్ట్ నుంచి తొలగించాలని కోరారు. ఉపాధి పథకం ద్వారా రాష్ట్రంలో గేదెలకి, ఆవులకి, గొర్రెలు మేకలకు, కోళ్ళుకు షెడ్లులు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇది చాలా మంచిదని అయితే గేదెలు, ఆవులు పెంపకం దారులకు 90 శాతం గొర్రెలు, మేకలుకు 70 శాతం సబ్సిడీని నిర్ణయించడం ఆర్థికంగా బాగా వెనుకబడిన గొర్రెలు మేకల పెంపకందారులకు భారం అవుతుంది. కావున గొర్రెలు, మేకలు పెంపకం దారులకు కూడా 90 శాతం సబ్సిడీతో ఉఫాది హామీ నిధులతో షెడ్లు నిర్మించాలని కోరారు. వలస వెలుతూ రాత్రి పొలాల్లోనే మందలను నిలుపుకోనే పెంపకం దారులకు వలలు ఇవ్వాలని, రాష్ట్ర బడ్జెట్లో గొర్రెలు మేకల పెంపకం దారులకు 10 వేల కోట్లు రూపాయలును కేటాయించి ప్రతి పెంపకందారునికి 50 శాతం సబ్సిడీతో 5 లక్ష రూపాయలు రుణం ఇవ్వాలన్నారు. గొర్రెల పెంపకం దారుల సహకార సంఘాలకు యన్.సి.డి.సి వారు రెండు విడత 88 కోట్ల రూపాయలు నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఖాతాకు విడుదల చేసారు. ఆ నిధులను రాష్ట్ర ఫెడరేషన్ కు వెంటనే విడుదల చేసి పెంపకం దారులకు ఋణాలు అందించాలన్నారు. మూడవ విడత నిధులు వచ్చే విధంగా కృషి చెయ్యాలనిరాష్ట్ర వ్యాప్తంగా యాక్సిడెంట్లు, వివిధ రకాల జబ్బులు, ప్రకృతి వైపరిత్యాలు జరగడం వలన జీవాలు చనిపోయి పెంపకం దారులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారని. కావున పశునష్ట పరిహార పథకాన్ని పునరుద్ధరించి అన్ని జీవాలకు ప్రభుత్వమే ఉచితంగా భీమా చేసి ఒక్కోజీవానికి 10,000 రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని, పెండింగ్ ఉన్న పశు నష్టపరిహారం నిధులను వెంటనే విడుదల చేయాలని కోరారు. అంతేగాకపెంపకం దారులకు ఎక్స్ గ్రేషియో పథకాన్ని పునరుద్ధరించి ప్రమాదాల వలన మృతిచెందిన గొర్రెల కాపరులకు 20 లక్షల రూపాయిలు, సాదారణ మరణాలకు 5 లక్షలు రూపాయలు నష్టం పరిహారం ఇవ్వాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న పశువైద్యులు, అర్బికేలలో ఖాళీగా ఉన్న పశు వైద్య సిబ్బంది పోస్టులను వెంటనే భర్తీచేయాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్ష మందికి 50 శాతం సబ్సిడీ తో 15,000 విలువగల మేలు రకం విత్తన పొట్టేలు ఇవ్వాలని, మన రాష్ట్రంలో టీకా ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. గొర్రెలు, మేకల ప్రాథమిక సహకార సంఘాలకు 559, 1016 జీవోలు ప్రకారం ఐదు నుంచి 25 ఎకరాలు స్థలం కేటాయించాలని, ఊరు ఉమ్మడిగా ఉన్న పశువుల మేత భూములు కాపాడాలి, భూములు అక్రమించిన వారి పై చర్యలు తీసుకోవాలి. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 50 సంవత్సరాలు నిండిన పెంపకం దారులుకు పెంక్షన్ చేనేత, మత్స్య, గీత కార్మికులు వలె మంజూరు చేయాలని గొర్రెల కాపరుల రక్షణ కోసం సామాజిక రక్షణ చట్టాన్ని తేవాలన్నారు. అంతేకాక ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు అమలుచేసి చదువుకున్న నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, గొర్రెలకు తాగునీటి సమస్యను పరిష్కారంచాలని, ప్రతి గ్రామంలో బోర్లు వేసి నీటి తొట్లు కట్టించడం కోసం జిల్లా పరిషత్ ద్వారా ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని ముఖ్యమైన సమస్యలు మంత్రి దృష్టికి తీసుకు వెళ్ళారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## కుక్కల దాడిలో ఆవు దూడ మృతి



అగ్ని న్యూస్,మార్కాపురం: మార్కాపురం కొండేపల్లి రోడ్డులో శనివారం కుక్కల దాడిలో ఆవు దూడ మరణించినది. ఇప్పటికీ ఇదే స్థానంలో మూడు ఆవు దూడలు కుక్కల దాడిలో మరణించింది. మార్కాపురంలో కుక్కల ప్రభావంతో ప్రజలు భయ భ్రాంతులకు గురవుతున్నారు. మునిసిపల్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన ఫలితం లేకుండా పోతోందని కుక్కల నుండి ప్రజలను,దూడలను కాపాడే నాథుడు లేడని కుక్కల బెదడకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

### రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారిన

## భారీ గుంత



అగ్ని న్యూస్,కొమరోలు: మండలంలోని తాటిచెర్ల మోటు,పొట్టి పల్లి గ్రామ సమీపంలోని అమరావతి కడప రాష్ట్రీయ రహదారిపై ఏర్పడిన ఓ భారీ గుంత ప్రమాదాలకు నిలయంగా మారింది.గత కొద్ది రోజులుగా ఈ ప్రాంతంలో వాహనదారులు రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు.వాహనదారుల ఇబ్బందులను గుర్తించిన ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి సంబంధిత అధికారులను రోడ్డుకు మరమ్మత్తులు చేయాలని ఆదేశించారు.అధికారులు మాత్రం ఆ గుంతలో కొంచెం మట్టి వేసి చేతుల దులుపుకున్నారు. గుంతలో వేసిన మట్టి అంతా కొట్టుకుపోవడంతో మళ్లీ సమస్య మొదటికొచ్చింది.వాహనదారులు ప్రమాదల బారిన పడుతున్నామని తక్షణమే సంబంధిత అధికారులు రోడ్డుపై ఏర్పడిన భారీ గుంత సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలని వాహనదారులు కోరుతున్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

## తన కూతురిని వేదించొద్దన్న తండ్రి పై యువకుల పాశవిక దాడి

మొదటి పేజి తరువాయి

వేధించవద్దు అని ఆ యువకులకు చెప్పడమే. అలా వెంట పడుతున్నందుకు ఆ యువకులు, యువతి తండ్రికి మాస్ వార్నింగ్ ఇచ్చారు. దీంతో ఆయన బయపడిపోయి పోలీసులకు జరిగిన విషయం తెలియజేశారు. అయితే పోలీసులు సరైన సమయంలో స్పందించక పోవడంతో ఆ యువకులు నేరుగా సదరు యువతీ తండ్రి షాపు మీద కెళ్ళి పాశవికంగా దాడి చేశారు. పట్టణంలోని నెహ్రూ బజార్లో ఐడియా డిస్ట్రిబ్యూటర్ గా పనిచేస్తున్న నాలి సత్యనారాయణ కుమార్తె ఇంటర్మీడియట్ చదువుతుంది. కళాశాలకు వెళ్తున్న తన కుమార్తెను ఆవుల భవాని అనే యువకుడు ప్రతిరోజు ఇబ్బందులకు గురి చేస్తున్నాడని తండ్రికి తెలియజేయడంతో తండ్రి సత్యనారాయణభవానిని మందలించాడని,ఈ నేపథ్యంలో ఆవుల భవాని తో పాటు మరో నలుగురు బైకులపై వెళ్ళి నాలి సత్యనారాయణ దుకాణం వద్ద దాడిచేశారని పోలీసులు తెలిపారు. గాయపడిన వ్యక్తి ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. బాలిక తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




## యూనియన్ బ్యాంకులో చోరీకి యత్నించిన మహిళ

అగ్ని న్యూస్,త్రిపురాంతకం: మండలంలోని మేడపి యూనియన్ బ్యాంకులో చోరీ సంఘటన అర్ధరాత్రి చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం బ్యాంక్ షటర్ తాళాలు పగులగొట్టి లోపలికి చొరబడి లాకర్ తాళాలు లేకపోవడంతో మహిళ వెనుతిరిగింది. సీసీ టీవీ ఫుటేజీని పరిశీలించగా బ్యాంకులో చోరీ చేసేందుకు ఓ మహిళతో పాటు మరో వ్యక్తి వచ్చినట్లు దర్శి డీఎస్పీ అశోకవర్ధన్ తెలిపారు.

## కమలా కాన్సెప్ట్ స్కూల్ లో జాతీయ స్థాయి వ్యాస రచన, క్విజ్ పోటీలు




అగ్ని న్యూస్,మార్కాపురం:పట్టణం నందు గల కమలా కాన్సెప్ట్ స్కూల్ నందు టాటా కన్సల్టేన్సీ సర్వీసెస్ వారి ఆధ్వర్యంలో జాతీయ స్థాయి వ్యాస రచన పోటీలు, స్మార్ట్ ఇండియా నిర్మాణం లో యువత పాత్ర అనే అంశం మీద, క్విజ్ పోటీలు నిర్వహించారు.అనంతరం పాఠశాల స్థాయిలో జరిగిన వ్యాస రచన పోటీలలో సీనియర్ విభాగం లో జీ. లిడియా ప్రజ్వల(10వ తరగతి ), పి. గౌతమ్ కుమార్,(9 వ తరగతి) య మ్. వి. శశి కుమార్ రెడ్డీ (9 వ తరగతి ) ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు, అదేవిదంగా జూనియర్ విభాగం లొ పి. మాధవి (8వ తరగతి ), ఏ. అను సాత్విక్ (8 వ తరగతి ) యమ్. ఈషాన్ ఈశ్వర్ (6 వ తరగతి ) లు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించారు.అనంతరం జరిగిన క్విజ్ పోటీలలో షేక్. షీభా (10 వ తరగతి ) షేక్ అజ్మల్ (9వ తరగతి ), ఎమ్.వేదేశ్వరి (8 వ తరగతి ), షేక్ ఆఫసానా (7 వ తరగతి ) డి.శ్రీ సాయి లహరి (6 వ తరగతి ) లు విజేతలు గా నిలిచారు. ఈ కార్యక్రమ నిర్వహణ ను టీ సి ఎస్ ఆపరేషన్ హెడ్ వి. శ్యామ్ బాబు, పాఠశాల హెడమాస్టర్ ఎమ్. పి. పుల్లయ్య, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, నిర్వహించారు.

# తల్లిపాలు బిడ్డకు మొదటి టీకా




**- సిడిపిఓ సుశీల దేవి**

అగ్ని న్యూస్,మార్కాపురం:పుట్టిన వెంటనే బిడ్డకు తల్లిపాలు తాగించడం ద్వారా బిడ్డ ఆరోగ్యంవంతంగా పెరుగుతుందని తల్లిపాలే బిడ్డకు మొదటి టీకా అని అంగన్వాడి సిడిపిఓ సుశీల దేవి తెలిపారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శనివారం మార్కాపురం పట్టణం లోని సాయిబాబా మందిర్ ఏరియా లో ఉన్న అంగన్వాడి సెంటర్ 45 నందు బాలింతలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే తల్లిపాలు తాగించడం వలన బిడ్డ పెరుగుదలకు అవి ఎంతగానో ఉపయోగపడతాయని, తప్పనిసరిగా తల్లిపాలను తాగించాలని తద్వారా తల్లికి పాల ఉత్పత్తి జరుగుతుందని తల్లి బిడ్డ క్షేమంగా ఆరోగ్యవంతంగా ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ యు. చంద్రావతి,సి డి పి ఓ సుశీల దేవి, సూపర్వైజర్ రమాదేవి, అంగన్వాడీ కార్యకర్తలు జేబీనా సుల్తానా, ఆయాలు, గర్భవతులు, బాలింతలు, పిల్లల తల్లులు హాజరు అయ్యారు.



# చినుకు పడితే చిత్తడే అధికారులూ పట్టించుకోండయ్యా

అగ్ని న్యూస్, పెద్దారవీడు:ఏళ్ల తరబడి రోడ్లకు మరమ్మతులు చేయకపోవడం, ఇటీవల కురిసిన వానలకు మండల,గ్రామ రహదారులైతే మరీ అధ్వానంగా తయారయ్యాయి. చిన్నపాటి వర్షానికే గుంతల్లో నీరు చేరి చెరువులను తలపిస్తున్నాయి. రాత్రివేళల్లో సరిగా కనిపించక గుంతల్లోపడి వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. పలుచోట్ల ద్విచక్రవాహనంపైనే కాదు.. కనీసం నడిచి వెళ్లే పరిస్థితి కూడా లేదు మండలంలోని బీ.చేర్లో పల్లె నుంచి వైడిపాడు వరకు వెళ్లే దారి గుంతలుపడి ప్రయాణించడానికి వీలులేకుండా తయారైంది.రోడ్డు మొత్తం గుంతలమయం కావడంతో ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు నీరు చేరి బురదతో ఎక్కడ గుంతలున్నాయో..ఎక్కడ రోడ్డు ఉందో తెలీని పరిస్థితి నెలకొంది. దీంతో పలువురు వాహనదారులు గుంతలో పడి గాయాలైన సంఘటనలూ లేకపోలేదు. వాహనాల్లో ప్రయాణం సరికదా..కనీసం నడవడానికి కూడా ఈ రోడ్లు ఇబ్బందిగా ఉంది. దీంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవల్సి వస్తోంది. అలాగే ప్రగళ్ళపాడు గ్రామంలో మరి అధ్వాన్నంగా, బురదమయంగా మారిన రోడ్డుతో ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు.ఈ రోడ్డుపై ప్రయాణించేందుకు వాహనదారులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనీసం ఈ రోడ్డుపై నడిచి వెళ్లే పరిస్థితి కూడా లేదని స్థానిక ప్రజలు వాపోతున్నారు. ఇక స్కూలుకి వెళ్లే విద్యార్థులు ఈ రోడ్డుపై నడిచి వెళుతున్న సమయంలో క్రింద పడిపోతున్నారు అని గ్రామస్తులు తెలిపారు.సంబంధిత అధికారులు పట్టించుకుని రోడ్డు సమస్య పరిష్కరించాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు .

# తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానం



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: తల్లిపాలు బిడ్డకు అమృతం లాంటివని, తల్లిపాలు సంపూర్ణ ఆహారమని కొత్త గోళ్ళవిడిపి అంగన్వాడీ కార్యకర్త పూజల మూర్తెమ్మ అన్నారు. శనివారం నాడు కొత్త గోళ్ళవిడిపిలో సీడీపీఓ పద్మావతి బోయలపల్లి సెక్టార్ సూపర్ వైజర్ కే. వి. సుబ్బమ్మ ఆదేశాల మేరకు అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్త పి. మూర్తెమ్మ మాట్లాడుతూ బిడ్డ పుట్టిన మొదటి గంటలో తల్లి పసుపు రంగులోని చిక్కటి పాలు( ముర్రుపాలు ) బిడ్డకు అమృతం లాంటివి అని వివరించారు. తల్లి పాలు సంపూర్ణ ఆహారం అని అన్నారు. వీటిలో బిడ్డకు అవసరమైన అన్నీ పోషకాలు వుంటాయనీ, అలాగే వ్యాధి నిరోధక శక్తి కలుగుతుందని చెప్పారు. బిడ్డకు ఆరు నెలలు తల్లిపాలే సంపూర్ణ ఆహారమన్నారు. ఆరు నెలలు దాటిన తరువాత తల్లిపాలతో పాటు అనుబంధ పోషకాహారం కూడా ఇస్తారని తెలిపారు. తల్లిపాలు శిశువుకు న్యూమోనియా, ఆతిసార వంటి ప్రమాదకరమైన వ్యాధుల నుండి కాపాడతాయని, పిల్లల మేధస్సును మెరుగు పరచడం లో తల్లిపాలు సహాయ పడతాయన్నారు.గర్భవతులు, బాలింతలకు తల్లిపాల వారోత్సవాలపై అవగాహన కల్పించారు. అనంతరం తల్లిపాలు ముద్దు-పోత పాలు వద్దు. ముర్రుపాలు ముద్దు - డబ్బా పాలు వద్దు అని నినాదాలు చేసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఎం ఎల్ హెచ్ పి వి.రాజేష్, ఏ ఎన్ ఎం పుల్లమ్మ, అంగన్వాడీ ఆయా ఎస్. నాగేశ్వరి, ఆశ వర్కర్ సారమ్మ,గర్భవతులు, బాలింతలు చిన్నారులు పాల్గొన్నారు.



# నంద్యాల వెళ్లి పెన్షన్ పంపిణీ

అగ్ని న్యూస్,కొమరోలు: మండలంలోని రెడ్డి చర్ల గ్రామానికి చెందిన వెంకటయ్య అనారోగ్యంతో బాధపడుతూ నంద్యాలలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న రెడ్డిచర్ల వీఆర్వో ఓబులపతి శనివారం నంద్యాలకు వెళ్లి వెంకటయ్యకు పెన్షన్ అందజేశారు. పెన్షన్ దారుడికి వైద్య ఖర్చుల కైనా వస్తాయన్న ఉద్దేశంతో నంద్యాల వచ్చి పెన్షన్ పంపిణీ చేసినట్లు వీఆర్వో ఓబుల్ పతి తెలిపారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# దిగువమెట్ట చెంచు కాలనీలో మెడికల్ క్యాంప్

అగ్ని న్యూస్,గిద్దలూరు: జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ,ఒంగోలు వారి అదేశాల మేరకు శనివారం దిగువమెట్ట చెంచు కాలనీలోని స్కూల్ నందు కె.యస్.పల్లి వైద్య ఆరోగ్యశాఖ వారి సహకారంతో గిద్దలూరు మండల న్యాయ సేవాధికారి సంస్థ వారి ఆధ్వర్యంలో నల్సా వారి స్కీం మేరకు గిరిజన మహిళలకు మెడికల్ క్యాంపు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కె ఎస్ పల్లి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి. శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ బాల్య వివాహం వలన బాలికలు, మహిళలు చిన్న తనంలోనే గర్భం దాల్చడం వలన,అనేక ఆరోగ్య సమస్యలకు గురవుతున్నారని కావున మైనారిటీ తీరకుండా బాలికలకు వివాహం చేయవద్దని హితవు పలికారు. ప్రస్తుతం డెంగ్యూ, మలేరియా జ్వరాలతో అక్కడి ప్రజలు బాధ పడుతున్నారని, కావున వెంటనే వైద్యులను సంప్రదించి తగిన చికిత్స తీసుకోవాలని తెలియజేశారు.సీజనల్ వ్యాధుల నుండి ఆరోగ్య పరిరక్షణకు కాచి చల్లార్చిన నీరు మాత్రమే వాడాలని గిద్దలూరు ఈ ఓ ఆర్ డి,జెసి. చెన్నారావు తెలిపారు.గుండ్లకమ్మ రేంజ్ డిప్యూటీ ఆఫీసర్ డి. వంశీకృష్ణ మాట్లాడుతూ నివసించే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ, కాచి చల్లార్చిన నీరు త్రాగితే సాధ్యమైనంత వరకు వ్యాధులు దరిచేరకుండా ఉంటాయని సూచించారు.లాయర్ ఏం. పిచ్చయ్య యాదవ్ మాట్లాడుతూ పొలాలకు రక్షణగా కరెంటు తీగలు పెట్టినప్పుడు, ప్రాణహాని జరిగినా లేక అడవి జంతువుల వల్ల పంట నష్టం జరిగితే సంబంధిత అధికారులను పరిహారము కోరవచ్చునని తెలియజేశారు. శ్రీశైలం ఐటీడీఏఏ ఏపీవో సురేష్ కుమార్ మాట్లాడుతూ గిరిజనులకు ప్రభుత్వం వారు ఇస్తున్న పథకాలను ఉపయోగించుకొని లబ్ధి పొందాలని తెలిపారు. చివరగా గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ. ఓంకార్ మాట్లాడుతూ అందరికీ ఆధార్ కార్డులు, ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. బాల్య వివాహాలు అరికట్టాలన్నారు.గృహహింస చట్టం,భరణం,సీజనల్ వ్యాధుల నుండి రక్షణ పొందుట గురించి తెలియజేశారు. న్యాయపరమైన సలహాలకు, ఉచిత న్యాయ సహాయం కోసం గిద్దలూరు కోర్టులోని మండల న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించవచ్చునని మరియు టోల్ ఫ్రీ నెంబర్ 15100 అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జి. రంగనాయకులు, సిసి, డిఆర్డిఏ, జి .రాఘవరావు కె.స్. పల్లి పంచాయతీ సెక్రటరీ, డాక్టర్ వి. మహమ్మద్ జుబైర్, జడ్.ఎల్. రంగయ్య, ఏ.ఎస్పైగిద్దలూరు పోలీస్ స్టేషన్, శ్రీమతి ఎస్.కె ముంతాజ్,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్,దిగువమెట్ట సర్పంచ్ బి .లోక్ నాయక్,న్యాయవాది ఎం రంగారెడ్డి, బార్ అసోసియేషన్ ట్రెజరర్ ,న్యాయవాది ఈ. రైడర్ బాబు, ఎం.ప్రభాకర్ రెడ్డి, పారా లీగల్ వాలంటీర్ అద్దంకి. మధుసూధరావు,హెల్త్ డిపార్ట్మెంట్ సిబ్బంది,పోలీస్ అధికారులు,గిరిజన మహిళలు మరియు స్కూల్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.







## బిడ్డ ఆరోగ్యానికి తల్లి పాలు శ్రేయస్కరం



### - సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ షేక్. సుమయ

అగ్ని న్యూస్,గిద్దలూరు: మండలం సంజీవరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో దంతరపల్లె అంగన్వాడి కేంద్రంలో సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ షేక్ సుమయ ఆధ్వర్యంలో శనివారం తల్లిపాల వారోత్సవ కార్యక్రమంలో భాగంగా బాలింతలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్. షేక్ సుమయ మాట్లాడుతూ బిడ్డ ఆరోగ్యానికి తల్లిపాలు చాలా ముఖ్యమని బిడ్డకు మొదటి 6 నెలలు తల్లి పాలే సంపూర్ణ ఆహారమన్నారు. 6 నెలలు దాటిన తరువాత తల్లి పాలతోపాటు అనుబంధ ఆహారం కూడా ఇస్తారని తెలిపారు. తల్లిపాలు శిశువును న్యుమోనియా, అతిసార వంటి ప్రమాదకరమైన వ్యాధుల నుండి కాపాడతాయని డాక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ శ్రీ లక్ష్మి, ఎంపీ హెచ్ ఈ ఓ బాధరయ్య, ఏ ఎన్ ఎం లక్ష్మి, ఆశా వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలగిరి కాలనీలో మెగా వైద్య శిబిరం



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: మండల న్యాయ సేవ అధికార సంస్థ మార్కాపురం వారి ఆధ్వర్యంలో మెగా వైద్య ఆరోగ్య శిబిరాన్ని షెడ్యూల్ తెగల సముదాయము కొరకు యర్రగొండపాలెం పట్టణంలోని తిరుమలగిరి కాలనీలో శనివారం నిర్వహించారు. మార్కాపురం అసిస్టెంట్ జూనియర్ సివిల్ జడ్జి ఎం.బాలాజీ ఈ శిబిరానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. షెడ్యూల్ తెగల బాలింతలు, గర్భవతులు, చిన్న పిల్లలు ,వృద్ధులకు ఐరన్ టాక్సిన్ , ప్రోటీన్ ఎక్స్ పౌడర్అరుగుదల, బలానికి సంబంధించిన కొన్ని రకాల మందులను అందజేశారు. అవసరం అనుకున్న వారికి కొన్ని రకాల స్క్రీనింగ్ టెస్ట్ లు కూడా చేశారు. సుమారుగా 200 ల ఓపిలను చూశామని పీహెచ్సీ వెంకటాద్రిపాలెం మెడికల్ ఆఫీసర్ కోటా నాయక్ తెలిపారు.



# కేరళ వయనాడు వరద బాధితులకు విద్యార్థులు సహాయం




అగ్ని న్యూస్, గిద్దలూరు:జులై 30వ తేదీన తెల్లవారుజామున కేరళ రాష్ట్రంలోని వయనాడు జిల్లాలో వరదల వల్ల కొండ చర్యలు విరిగిపడి అక్కడ ఉన్నటువంటి ప్రజలు నిరాశ్రయులయ్యారు. ఈ వరద బాధితులను ఆదుకునేందుకు శనివారం గిద్దలూరులోని అన్ని ప్రైవేటు ప్రభుత్వ పాఠశాలలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వరద బాధితుల సహాయ నిధిని వివిధ ప్రభుత్వ ప్రవేట్ కాలేజీలలో రూ. 6715ల నిధిని సేకరించి సిపిఐ ఎం పీపుల్స్ రిలీఫ్ ఫండ్ అకౌంట్ నెంబర్ సహాయనిధికి జమ చేశారు. ఈ నిధి సేకరణలో భారత విద్యార్థి ఫెడరేషన్ గిద్దలూరు అధ్యక్షులు కొమ్మునూరి అరుణ్,కార్యదర్శి బండ ఈశ్వర్ ఆధ్వర్యంలో చేయడం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ కేరళలో జరిగిన సంఘటన చాలా దురదృష్టకరమని ఇటువంటి విపత్తులు మరి ఏ రాష్ట్రంలో ఏ ప్రాంతంలో జరగకూడదని అన్నారు. ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో ఉందని వారందరినీ ఆదుకునే విధంగా అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో ఈ యొక్క నిధిని సేకరిస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరు కూడా ఈ యొక్క నిధి సేకరణలో సహాయ సహకారాలు అందించి వయనాడులోని వరద బాధితులకు అండగా నిలవాలని అన్నారు. నిధిసేకరణ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు టి అంజన్ కుమార్, అనిల్ కుమార్, మరియు విద్యార్థిని విద్యార్థులు ఆయా స్కూళ్ల మేనేజ్మెంట్ పాల్గొన్నారు.

# లోక్ సభ పిఏసి లో ముగ్గురు ఏపీ ఎంపీలకు చోటు



అగ్ని న్యూస్, అమరావతి : లోక్ సభ పబ్లిక్ అకౌంట్స్ కమిటీలో ముగ్గురు ఏపీ ఎంపీలకు చోటుదక్కింది. మొత్తం 15 మందిని ఎంపిక చేయగా, వారిలో మాగుంట శ్రీనివాసులు రెడ్డి(టీడిపి), బాలశౌరి(జే ఎస్ పి), సీఎం రమేశ్(బి జే పి) ఉన్నారుప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పి ఏ సి ఛైర్మన్ గా వ్యవహరించ నున్నారు. సభ్యత్వంకోసం 19 మంది పోటీ పడగా, చివరి నిమిషంలో నలుగురు ఉపసంహరించు కోవడంతో ఎన్నిక ఏకగ్రీవమైంది. వచ్చే ఏడాది ఏప్రిల్ 30తో సభ్యుల కాలపరిమితి ముగియనుంది.



## బురదమయంగా మారిన రోడ్డుతో ప్రజలు తీవ్ర ఇక్కట్లు





అగ్ని న్యూస్, గిద్దలూరు: పట్టణం లోని కొండపేట అండర్ రైల్వే బ్రిడ్జి నుంచి పాముల పల్లె వెళ్లే దారిలో ఇటీవల కురిసిన వర్షాలకు బురద మయంగా మారింది. ఈ రోడ్డుపై ప్రయాణించేందుకు వాహనదారులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనీసం ఈ రోడ్డుపై నడిచి వెళ్లే పరిస్థితి కూడా లేదని స్థానిక ప్రజలు అంటున్నారు. ఇక స్కూలుకి వెళ్లే విద్యార్థులు ఈ రోడ్డుపై నడిచి వెళుతున్న సమయంలో క్రింద పడిపోతున్నామని ఇక్కడ మలుపు కూడా ప్రమాదకరంగా ఉందని తెలిపారు. సంబంధిత అధికారులు పట్టించుకోని రోడ్డు సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

## ముర్రుపాలు మొదటి టీకా వంటిది



అగ్ని న్యూస్, మార్కాపురం: పట్టణంలోని 23వ బ్లాక్ లోనందు 46 అంగన్వాడీ కేంద్రం లో తల్లిపాల వారోత్సవ కార్యక్రమంజరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రమాదేవి మాట్లాడుతూ ముర్రుపాలు మొదటి టీకా వంటిది అని అన్నారు. తల్లి పాలు అమృతం వంటిది అని అన్నారు. వారోత్సవాల సందర్భంగా ర్యాలీ నిర్వహించారు.అంగన్వాడీ కార్యకర్త లక్ష్మీనారాయణమ్మ, ఎఎన్ఎం అనసూయ,ఆయా మాధవి, ఆశా వర్కర్ విజయ, గర్భవతులు, బాలింతలు, తల్లులు హాజరయ్యారు.

పంతులు
మెన్స్
ఆర్టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)